ఆఖరి రోజు హోరాహోరి

- రోడ్‌షోలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, సినీహీరో మంచు మనోజ్
- బైక్ ర్యాలీలు.. ఇంటింటి ప్రచారం

తాండూరు: తాండూరు పట్టణంలో మంగళవారం నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత, రోడ్‌షోలో మాట్లాడుతున్న సినీ హీరో మంచుమనోజ్ , పక్కన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆయన సతీమణి ఆర్తిరెడ్డి

తాండూరు, నవంబర్ 28: అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజైన మంగళవారం తాండూరు నియోజకవర్గంలో జోరుగా సాగింది. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాటు నాయకులు వార్డుల్లో తిరిగి విస్తృతంగా ప్రచారం చేశారు. సినిమా హీరో మంచు మనోజ్ తాండూరులో రోడ్ షో నిర్వహించారు. వేలాది మంది యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు స్వచ్ఛందగా ర్యాలీలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు తాండూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. కాంగ్రెస్ మాటలకు మోసపోకుండా అభివృద్ధికి పట్టం కట్టాలని రోహిత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సినిమా హీరో మంచు మనోజ్ మాట్లాడుతూ రోహిత్‌రెడ్డి ప్రజా నాయకుడని, నిత్యం ప్రజల్లోనే ఉంటూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న మంచి నాయకుడని పేర్కొన్నారు. మళ్లీ రోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రజల ఉత్సాహం, నమ్మకం చూస్తే అత్యధిక మెజార్టీతో రోహిత్‌రెడ్డి గెలుపు ఖాయమనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోస పోవద్దు

తాండూరు రూరల్, నవంబర్ 28: కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలు నమ్మి, మోస పోవద్దని, అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని తాండూరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు మండలం, కరణ్‌కోట గ్రామంలో రోడ్‌షో నిర్వమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముచ్చటగా మూడో సారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని జోస్యం చెప్పారు. తాండూరులో బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించబోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ 10 ఏండ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పార్టీలో చేరా

పెద్దేముల్ : డోలు వాయిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

రని తెలిపారు. అభివృద్ధి ప్రజల కండ్ల ముందు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఆర్తిరెడ్డి, తదితరులు ఉన్నారు.

బయటోడు బయటోడే...ఇంటోడు ఇంటోడే

పెద్దేముల్, నవంబర్ 28 :గురువారం జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అన్ని విధాలుగా సేవ చేస్తానని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. బయటి వాళ్ల వచ్చి ఎమ్మెల్యే అవుతామని కలలు కంటున్నారని, ఎంతైనా బయటోడు...బయటోడే... ఇంటోడు.. ఇంటోడే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి ఆగం కావద్దన్నారు. ఆగమైతే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని ఆలోచించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డీవై నర్సింహులు, సీనియర్ నాయకులు నరేశ్‌రెడ్డి, కిషన్‌రావు, ఎండీ.ఆజంఖాన్, మహమ్మద్ శుబ్లి, రంగయ్య, రవికాంత్,ఉపేందర్,కుమ్మరి విఠల్, మెహరాజ్ పటేల్, ఎండీ. నయూం, బొయిని నర్సింహులు, సత్తార్‌ఖాన్, డీవై ప్రసాద్, మామిళ్ల వెంకట్, దర్మీది వెంకటయ్య, డబ్బుల నర్సింహులు, బందెప్ప, రాములు, శ్రీనివాస్ గౌడ్, నర్సింహులుగౌడ్, రమేశ్‌గౌడ్, బంగ్ల రఘు, శశి కుమార్, అశోక్‌గౌడ్, నరేశ్,మాధవరెడ్డి, జమీర్, సమృద్ధి, శ్రీనివాస్, అరుణ్, ప్రేమ్ కుమార్, మునీర్, సికందర్, ఖయ్యూం,చాకలి రాములు, బెస్త వెంకట్, రాంచంద్రి, ఎల్లప్ప, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్: రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

ఎమ్మెల్యే ఆనంద్‌కు మద్దతుగా ప్రచారం

ఇంటింటి ప్రచారం చేస్తున్న డాక్టర్ సబితా ఆనంద్

వికారాబాద్, నవంబర్ 28: నిరంతరం పార్టీ కోసం పాటు పడే నాయకుడిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మైలార్‌దేవరంపల్లి, పీలారం గ్రామాలో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. గడప గడపకూ వెళ్లి ఈవీఎం నమూన మిషన్‌తో కారు గుర్తుకు ఓటు వేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధారూరు: వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటిసి సుజాతా వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో సర్పంచ్ విశాల వెంకట్ రాంరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రాంరెడ్డి, శ్రీనివాస్, యాదయ్య పాల్గొన్నారు.



ధారూరు: తరిగోపుల గ్రామంలో ప్రచారం చేస్తున్న జడ్పీటిసి సుజాత

ధారూరు: కుక్కింద గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు: బీఆర్ఎస్

వికారాబాద్, నవంబర్ 28 : కాంగ్రెస్ గుండాయిజం నుంచి వికారాబాద్‌ను కాపాడుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు దేవదాసు, అశోక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోకి దూరి ఎమ్మెల్యే ఆనంద్‌ను దుర్భాషలాడారన్నారు. డబ్బులు పంపిణీ చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తూ కార్యాలయంపై దాడి చేశారు. ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారన్నారు. ఏదైనా విషయముంటే పోలీసులకు, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలే తప్ప, చట్టాన్ని చేతిలోకి తీసుకుంటారా అని ప్రశ్నించారు. కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఆనంద్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేశ్, రవిశంకర్, రమేశ్ తదితరులు ఉన్నారు.

మర్పల్లి: బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నామని, ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసాద్‌కుమార్ కార్యాలయంపై దాడి చేయించడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు యాదవ్ అన్నారు. మంగళవారం బంట్వారం మండల కేంద్రంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, బలవంత్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు ఖాజాపాషా, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ బలవంత్‌రెడ్డి, నాయకులు మల్లేశం, శ్రీనివాస్, నరేశ్, రాజు పాల్గొన్నారు